# సంఘసేవ!

శ్రీ పి. వి. మాణిక్యాలరావు

"పాడు సంఘం, పాపిష్టిసంఘం : సంఘాన్ని మరమ్మత్తు చెయ్యాలి; బాల్య వివాహాలకి స్వస్తివాచకాలు చదివించాలి, వితంతూద్వాహాలకి ప్రారంభోత్సవాలు జరిపించాలి'' అంటూ పైకి సంస్కర్త బురఖాలు తగిలించుకొని తమ దాకా వస్తేకాని తగువేలేదని, చెప్పేదొకటి. చేసేదొకటిచేస్తూ ఘరానాగా తిరిగే తగు మనుషులెంత మందిలేరీ సంఘంలో......అందులో అందె వేసిన హస్తం మన రఘుపతిగారిది. పైకి గొప్ప సంఘ సంస్కర్త అని నాలుగుమూలల పేరుమోశాడు. ఒక్క బిగిని అదిరిపోయేటట్టు సంఘరంగాల్ని తన ఉపన్యాస ధోరణిలో ముంచాడు. ఎన్నో బహిరంగ సమావేశాలు, తీవ్రప్రచారాలు చేశాడు. అయితే? ఇక చదవండి.

●

రాధ రఘుపతిగారి ఏకైక పుత్రిక. పద్దెనిమిదేళ్ళ పడుచు—అందంగా, నాజూగ్గా ఉంటుంది, కాని ఫలం? తండ్రి బాల్యవివాహం చేశాడు. ముచ్చట తీరని ముందు రోజుల్లోనే మొగుడు మృత్యువాత పడ్డాడు. ఆమె జీవితం దుఃఖభాజనమైపోయింది. ఆమె అంచులుదాటిన యౌవనతాపంలో ఆర్త నాదం, హాహాకారం చేస్తూంటే అలాకాదని రఘుపతిగారు మాయబురఖాతో సంఘంలో చిందులు తొక్కుతున్నారు. సంఘ సంస్కర్త అయ్యుండి కన్న తండ్రికే ప్రేమాపేగూ లేకుంటే ఆమె యేం చేస్తుంది?

ఆనాడు రఘుపతిగారు పొరుగూరికి వితంతు వివాహం నిమిత్తంవెళ్ళి అక్కడ విందులు చిత్తగిస్తున్నారు,.....ఇక్కడ యింట్లో రాధ ఒంటరిగా వాడినపూవులా పాడైన తనజీవితాన్ని సింహావలోకనం చేస్తూంది. పాపం! పాడు సంఘానికి ఆహుతైన రాధ, ఆసాధ !...అసాధ శరణాలయానికి తణిఖీదారా మహానుభావుడు—రఘుపతిగారి దృష్టికీ మెస్థితి గోచరించలేదుగాబోలు......

కాని ఉబుకుతూన్న ఉడుకు యౌవనం ఉప్పొంగుతూంటే మధుర ఊహాపథాల్లో విహరిస్తూ, హృదయ వీణాతంత్రులను మీటి విరహగీతికను ఆలాపిస్తోందామె. అవకాశం చిక్కిన ఆ సమయంలో ఆమెకు తన బాల్యమిత్రుడు—పక్కింటి రామం ఎందుకో తలపుకొచ్చాడు. తలవనితలంపుగా జరిగిన వారి సమావేశం ఆడబోయిన తీర్థమైందన్నట్టుగా రామం మనస్సులో అనుభవింపలేని ఆనందాన్ని పొందుతూ త్వరలోనే తాళం వేశాడు.

అనుకోని అదను...సరియైన సమయం......వేసవి పున్నమ వెన్నెలసోనల్లో విశాలాకాశంలో తోరణాలు తీర్చిఉన్న తారకలమధ్యనుంచి వెకిలి నవ్వులు నవ్వుతూ విహరిస్తున్నాడు చందమామ. విలాసినుల అధరమధిరాన్ని గ్రోలడాని కువ్విళ్ళూరుతూన్న విటుల హృదయాల్లో విరహ వేదనాన్ని

లేక త్రిస్తున్నాడా లేరాజు...కాలం గడిచింది... అంతా నిశ్శబ్దం, నిశీథం—కారు మేఘాలు హఠాత్తుగా ఆకాశాన్ని ఆవరించుకున్నై. చందమామ పసందు చల్లారిపోయింది. ఝంఝామారుతం వీస్తోంది.—భోరున కుంభవర్షం—రాత్రి కాళరాత్రిగా పరిణమించింది. ఇంతలో చడీచప్పుడూలేని ఆ సమయంలో "తలుపూ" అని పిలుపు ఆ ప్రణయజీవుల హృదయాల్లో ఆరాటంగ ప్రతిధ్వనించినై.—మెల్లగావెళ్ళి తలుపుతీసింది. రాధ వణుకుతోంది—రఘుపతిగారి ప్రవేశం—ఇంకేముంది? గల్లంతంతా గమనించి, చోద్యమని సోదా చేశారు—తరుణోపాయంలేక 'సందట్లో సడేమియా' అని రాధారామంలు చరచరా చీకటిని చీల్చుకొంటూ సెలవు తీసుకొన్నారీ గుడ్డి సంఘంనుంచి...తెల్లవారింది-దాంతోపాటు రాధారామంల జీవితాలుకూడా.—

ఈ సంఘ దౌర్జన్యానికి అభమూ శుభమూ ఎరగని అమాయుక జీవితాల్నా బలికోరటం? కారణం?—రఘుపతిగారి వంటి సంస్కర్త బురఖా రాయుళ్ళ చెప్పుచేతా లేదా లే—పాడు సంఘం, పాపిష్టి సంఘం!


# జీవా

[స్టమక్ పవుడర్ ఆపరేషన్ అవసరం లేకుండా చికిత్స]

సకలవిధములగు కడుపు నొప్పులున్నూ Appendicitis అను కడుపునందు ఏర్పడు వ్యాధినిన్ని కడుపునందు గలుగు రణములు. గడ్డలు మొదలగువాటిని కడుపును ఆపరేషన్ చేయకనే ఈ ఔషధము వుత్తరవాదములో గుణపరుచును. ఈ ఔషధమును మళయాళ అష్టాంగ హృదయము ననుసరించి మిక్కిలి ప్రయాసపడి తయారుచేయబడినది. ఈ ఔషధము, ఆర్శర్, మలబంధం, పుల్లతేనుపు, పేగులద్వా గలుగు అనేకవ్యాధులు, గుల్మం, భోజనమునకు మునుపో లేక తరువాతనో గలుగు కడుపునొప్పి మొదలగు అనేక సంకటములను ఖండితముగా గుణపరుచును. దీనివిషయమై విశేషముగా చెప్పనేల ఒకతూరి తెప్పించి భుజించిన యధార్థము తెలియును. సుఖపడవచ్చును.

30 దినములు 60 పూటలమందు 2-8-0.

**G. S. VASAN & CO.,**
2/7, Venkatesa Mastri St., Sowcarpet,
**G. T., Madras.**



## ప్రాణహత్యకు పూనినవారికి పునర్జన్మము కలిగించినది

## పుంసత్వ ఖర్జూరపుకాయలు అండ్ అమృతతిలా

నవయవ్వనము, వీర్యవృద్ధి, ధాతుపుష్టి, స్త్రీపురుషులకు ఆనందము కలిగించి 60 సం॥ వయస్సు వారికిన్ని నవయవ్వనము కలిగించును. దీనిని వాడి అనేకులు సుఖము అనుభవించుచున్నారు. 1 తూరి వాడిచూడుడు.

## యూనాని వైద్యమహత్యం, శాశ్వతగుణం

11 రోజులకు 22 కాయలు గల టిన్ను 1 టి అమృతతిలా సహా రు. 6-0-0.
పోస్టుఖర్చు 0—10—0.

రాజవైద్య H. M. కమాలుద్దీన్, కార్వేటినగరం (చిత్తూరుజిల్లా.)